# కమీషన్లరెడ్డితో గోసపడ్డ నల్లగొండ

- తత నల్లగొండను ఏం అభివృద్ధి చేస్తడు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం మొత్తం అంధకారం ఐతది
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- నల్లగొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌డ్డి
- కనగల్ మండలంలో ప్రచారం



కనగల్ మండలం జి.యడవెల్లి ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ సిటీ, నవంబర్ 15: 20 ఏండ్లుగా నల్లగొండను పట్టించుకోకుండా కమీషన్ల కోసమే పని చేసిన కమీషన్ల రెడ్డికి ఓటేస్తే ఈ నల్లగొండ మరో ఐదేండ్లు గోస పడతది అని నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. కనగల్ మండలం జి.యెడవల్లి, బుడమర్లపల్లి, బోయినపల్లి, బచ్చన్నగూడెం, మార్తినేని గూడెం, లచ్చుగూడెం, తుర్కపల్లి, హైదలాపురం, ఎం.గౌరారాం, అమ్మగూడెం, తిమ్మాజీగూడెం, కనగల్ గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏండ్లు నల్లగొండ ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నిస్తూ ఇప్పుడు ఎలా చేస్తావని అన్నారు. నల్లగొండలో చేసిన ఒకటి, రెండు పనులు ప్రజలకు ఉపయోగ పడేవి కాకుండా ఆయన కమీషన్ల కోసమే చేశాడని అలాంటి కమీషన్ల రెడ్డికి డిపాజిట్ కూడా రాకుండా గుణపాఠం చెప్తేనే మరోసారి నల్లగొండకు రాకుండా పోతాడన్నారు. రాష్ట్రంలో 40 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం అభివృద్ధి చేసిందో ప్రజలకు తెలుసునని మరోసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తే ఢిల్లీ పాలన ద్వారా రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోఎకరం కూడా ఎండిపోలేదన్నారు. 24 గంటల కరెంటుతో రైతులు సోమరిపోతులు అవుతున్నారని మూడు గంటల కరెంటు సరిపోతుంది అని చెప్పిన కాంగ్రెస్ మనకు అవసరమా అని అన్నారు. రైతులను రాజు చేయాలని, వారి సం క్షేమ కోసమే అనేక పథకాలు అమలు చేసిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం కావాలా వద్దా అని రైతులు అలోచన చేయాలన్నారు. ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు గుర్తుకు వస్తారని, ఇలా వచ్చి అలా వెళ్లే కాంగ్రెస్ నాయకులకు ఓట్లు వేసి అగం కావద్దన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే రైతులకు మళ్లి చీకటి రోజులే వస్తాయన్నారు. ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న నా శక్తి మేరకు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ వైఖరితో ఉద్యమంలో ఎంతోమంది యువకులు అత్మ బలిదానాలు చేసుకున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వలేదని కొట్లాడి సాధించుకున్నామని అన్నారు. బీజేపీ పుణ్యమా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగియన్నారు. సిలిండర్‌ను రూ.400లకే ఇచ్చేందుకు మ్యానిఫెస్టో తయారు చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. డబ్బు మూటలతో ఓట్లు కోని గెలువాలని చూస్తున్న నాయకులకు సరైన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషా, జడ్పీటీసీ చిట్ల వెంటేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు దోటి శ్రీనివాస్, సర్పంచ్ కారింగు పార్వతమ్మాజానయ్య, పద్మ, మారయ్య, బండ మీది రాము, అదిమల్ల లింగయ్య, సులోచన శేఖర్‌రావు, పాలకూరి సైదులు ఉన్నారు.



కనగల్ మండలం బడుమర్లపల్లిలో పాల్గొన్న ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

## భూపాల్‌రెడ్డి గెలవాలని పూజలు


నల్లగొండ సిటీ, నవంబరు 15 : బీఆర్ఎస్ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి గెలుపొందాలని కోరుతూ దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్ నల్లబోతు యాదగిరి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కంచర్ల భూపాల్‌రెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చెనగోని రామచంద్రు, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు రేణుక, గుండాల యాదగిరి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

నల్లగొండ రూరల్,నవంబర్ 15: మండలంలోని పెద్ద సూరారం గ్రామానికి చెందిన తలమళ్ల పుష్పమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతదేహంపై సర్పంచ్ కోట్ల రమాదేవీజయపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఆర్థిక సాయం పంపినట్లు తెలి పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండె వెంకన్న, మాజీ ఎంపీటీసీ జంజిరాల సైదులు, కోట్ల కరుణాకర్‌రెడ్డి, వల్కి జానయ్య, తెళ్ల సైదులు, రాజు ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

- తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్
- వివిధ పార్టీ నుంచి 80 మంది బీఆర్ఎస్‌లో చేరికలు



తిప్పర్తి : మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్‌తో బీఆర్ఎస్‌లో చేరిన ముస్లిం మహిళలు, దళిత సంఘం నాయకులు

తిప్పర్తి, నవంబర్ 15: అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు తండు నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన ముస్లిం మహిళలు, దళిత సంఘం నాయకులు 80 మంది బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సైదులుగౌడ్ మాట్లాడుతూ 9 తొమ్మిదేండ్లలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జీడిపెల్లి వెంకట్‌రెడ్డి, లొడంగి గోవర్దన్, వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యుడు సోహెల్, వి.నాగేశ్వర్‌రావు, మైనార్టీ నాయకులు అఖిల్, షకీల్, నసీరొద్దిన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో 276 మంది

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
- ఉమ్మడి జిల్లాలో 79 మంది విత్ డ్రా
- పోటీలో అత్యధికంగా మునుగోడులో 39 మంది
- అతి తక్కువగా దేవరకొండలో 13 మంది
- ఒక్కో ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకు ఛాన్స్
- అంతకు మించిన చోట్ల అదనపు ఈవీఎంల వినియోగం
- ఇక మరింత హోరెత్తనున్న ప్రచారం

నల్లగొండ ప్రతినిధి, నవంబర్15(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ నెల 10 తేదీ వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణలో మొత్తం 428 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలనలో ఇందులో నుంచి 73 మంది నామినేషన్లు తిరస్కరణకు గురి కాగా 355 మంది బరిలో మిగిలారు. ఇందులో పోటీ నుంచి తప్పుకోవడానికి ఉపసంహరణ గడువు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉపసంహరణ గడువు ముగిసింది. రెండు రోజుల్లో కలిపి మొత్తం 79 మంది నామినేషన్ల ఉపసంహరించుకున్నారు. దాంతో మొత్తం 276 మంది బరిలో నిలిచినట్లైంది. మునుగోడులో అత్యధికంగా 39 మంది బరిలో నిలువగా తర్వాత వరుసగా కోదాడలో 34 మంది, నల్లగొండలో 31, హుజూర్‌నగర్‌లో 24, నకిరేకల్ 23, మిర్యాలగూడ 23, ఆలేరు 21, సూర్యాపేట 20, భువనగిరి 19, నాగార్జునసాగర్ 15, తుంగతుర్తి 14, దేవరకొండలో 13 మంది అభ్యర్థులు తుది పోరుకు సిద్ధమయ్యారు.

### రెండు చోట్ల మూడు ఈవీఎంలు..


అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట్ల అదనపు ఈవీఎంలు వినియోగించాల్సిందే. ఒక్కో ఈవీఎంలో నోటాతో కలిపి 16 మంది అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుంది. దీన్ని బట్టి చూస్తే దేవరకొండ, తుంగతుర్తి, నాగార్జునసాగర్‌లలో మాత్రమే ఒక్కో ఈవీ ఎంతోనే పోలింగ్ జరుగనుంది. భువనగిరి, సూర్యాపేట, ఆలేరు, నకిరేకల్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, నల్లగొండల్లో రెండు ఈవీఎంలను వాడాల్సి ఉంటుంది. కోదా డ, మునుగోడుల్లో మాత్రం మూడు ఈవీఎంలను విని యోగించాల్సిందే. అయితే ఒకటి కంటే ఎ క్కువ ఈవీఎంలు ఉంటే ఓటర్లు కొంత గందరగోళానికి గురయ్యే అవకాశాలు లేకపోలేదు.

**నియోజకవర్గాల వారీగా బరిలో ఉన్నవారు ..**

| నియోజకవర్గం | అభ్యర్థుల సంఖ్య | ఉపసంహరణ | మిగిలిన అభ్యర్థులు |
|---|---|---|---|
| 1). నల్లగొండ | 36 | 5 | 31 |
| 2). నకిరేకల్ | 31 | 8 | 23 |
| 3). మిర్యాలగూడ | 33 | 10 | 23 |
| 4). నాగార్జునసాగర్ | 21 | 6 | 15 |
| 5). దేవరకొండ | 13 | 0 | 13 |
| 6). మునుగోడు | 50 | 11 | 39 |
| 7). సూర్యాపేట | 32 | 12 | 20 |
| 8). తుంగతుర్తి | 21 | 7 | 14 |
| 9). కోదాడ | 36 | 2 | 34 |
| 10).హుజూర్‌నగర్ | 35 | 11 | 24 |
| 11).భువనగిరి | 25 | 6 | 19 |
| 12). ఆలేరు | 22 | 1 | 21 |
| మొత్తం | 355 | 79 | 276 |

## గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

చిట్యాల, నవంబర్ 15 : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు ఇస్తారి, పల్లపు బజారు, చింతల సైదులు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 30 వేల ఆర్థిక సాయం అం దజేశారు. ట్రస్టు సభ్యులు బుధవారం ఉరుమడ్లలోని మృతుల కుటుంబ సభ్యులకు ఈ సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సభ్యులు ఉయ్యాల నరేశ్, ఉన్నపాల శ్రీను, నడింపల్లి గోపాల్, ఉడుగు పాండు, రూపని ఎల్లయ్య, రాచమల్ల వెంకన్న పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు


**LOSS OF DOCUMENT**

The public, in general, is hereby informed that our client Sri. Tatikonda Anjaiah Yadav, R/o. Venkateshwar Nagar, Mall village, Chintapalli Mandal, Nalgonda District, Telangna, have lost the Original Registered sale deed vide Document No.12426/2006, Dated: 28.12.2006, registered before SRO Devarkonda, Nalgonda District of the Plot No.82, of Sy.No.135 admeasuring 40.3 square feet, situated at Godkondla Village, Chintapalli Mandal, Devarkonda Taluk, Nalgonda District, Telangana. Any person's who may have received the same may be pleased to hand over the original document at the below-said address and for the kind act, my client shall be ever obliged.

Date: 08.11.2023

Place: Hyderabad

Sd/- **P.SREE RAMYA,** Advocate
80/C GPRA Campus, Gachibowli,
Hyderabad-500032, Ph No.+91 7396019492,
e-mail:sreeramyaparapathi@gmail.com